

కథ

# సొమ్ములు కరిగిపోయాయ

- భమిడిపాటి సోమయాజి

నాకిద్దరు అక్కలు! వాళ్ల
నేనొక్కడ్నే తమ్ముణ్ణి! మానాన
వ్యాపారం చేసి చాలా లాభా
ఆర్జించాడు గాని సంపాద
నిలపెట్టుకోలేక పోయాడు
సంపాదన దుర్వినియోగ
చెయ్యలేదు. దాన ధర్మా
ఎక్కువ. ఎవ్వరేం చెపుతే దాని
నమ్మెయ్యడం, వాళ్లకి ధ
సహాయం చెయ్యడం ఈ విధం
మా కుటుంబం ఆర్థికంగా చా
యిబ్బందులు పడింది.

వ్యాపారంలో పెట్టిన పెట్టుబడి కూడా కరిగిం
తినే పరిస్థితి వచ్చింది. సంపాదన కుంటుపడింది. నన
చదివించడం గగనమైపోయింది. అయినా పట్టుదలతో నన
గ్రాడ్యుయేట్‌ని చేశారు. ఆర్థికంగా చితికిపోవడం వలన
అక్కయ్యల పెళ్లిళ్లు వెనక పడి పోయాయ్. ఇక గత్యంతర
లేక నాకు ఓ చిన్న ఉద్యోగం రాగానే నాకు పెళ్లిచేశారు.
కట్నం డబ్బులో సాధ్యమైనంత ఆదాచేసి పెద్దక్కని
పెళ్లిచేశారు.

కోడలికి బంగారం ఏమీ పెట్టలేమ
వియ్యాలవారికి ముందే విన్నవించుకున్నా
కట్నం ఎక్కువ తీసుకున్నా, వీసమం
బంగారమైనా కోడలికి పెట్టలేదని పెళ్లి
చాలామంది గుసగుస లాడారు. చాలామంది ఒకేసారి
విషయం గురించి గుసగుస లాడితే పెద్ద చప్పుడే అవుతు
కదా! ఆ అప్రియమైన చప్పుడు మాటలరూపంలో మా
చెవిని సోకాయ్! కోడలికి బంగారం పెట్టలేనందు
నాతల్లిదండ్రులు చాలా బాధపడ్డారు. పాపం! చేతకాని వ
చింతించడం తప్ప చేయగలిగింది ఏముంది!

నా పెళ్లైన ఓ ఏడాదికి నా మరదలు పెళ్లైంది! నా మరద
వాళ్ల అత్తారు మంచి బంగారపు వస్తువులు చేయిం చారు
వస్తువులు పెళ్లికి ముందే ఆ మగపెళ్లివారు ప్రదర్శించారు
ప్రదర్శనలో భాగంగా అవి నా మావగారి చేత
తిరిగాయ్. ఆయన, యధాలాపంగానో, బంగారం
భార్యకి పెట్టలేదని అవహేళనగానో తెలీదుగ
అవితీసుకొచ్చి నా కళ్లముందు పెట్టారు. ఆ మెరుస్తు
బంగారం నాకు కనువిందు చెయ్యలేక పోయింది సరి
అది చూసిన నా మనస్సు అవమాన భారం
కలుక్కుమంది.

ఆ తర్వాత కొన్ని సంవత్సరాలు నా భార్యకి బంగారపు వస్తు వులు చేయించలేని లోటు, కొట్టొచ్చినట్లుగా వచ్చి, నా మనస్సుని ఎవరికీ కనపడకుండా కొట్టేది. మేం ఏ శుభకార్యానికి వెళ్లినా, నా భార్య ఓపేద పేరంటిలా మసలుతూ ఉంటే నా మనస్సు వేణీళ్లు కాగతూన్నట్లు మసలిపోయేది!

పెళ్లిలో బంగారం పెట్టకపోతే పోయె! నాకు ఉద్యోగం వచ్చి సంపాదించేటప్పుడు కూడా, ఓ చిన్న నగ చేయించ లేకపో యాను. కారణం కొంచెం డబ్బు జీతంలో ఆదా అయితే, అది నా రెండో అక్కయ్య పెళ్లికి వెనకవెయ్యడమే!

ఓ ఆదివారం టివిలో ఆ పాత మధురాలు వస్తూంటే, మా అమ్మా నేనూ ఆ పోర్టబుల్ టీవీ చూస్తున్నాం. పట్టు చీరలు కట్ట పెడతాన్, మెడమీద సొమ్ములు పెడతాన్ అన్న పాట అంటే నాకు చాలా ఇష్టం. ఆ పాట విని నేను చప్పట్లు కొట్టాను. తన కోడలికి బంగారపు వస్తువులు చేయించలేకపోయామని కాబోలు మా అమ్మ కళ్ల నీళ్లు పెట్టుకుంది.

నా భార్య మనస్సు. యింకో విధంగా, అదే బంగారం గురించి బాధపడింది కాబోలు!" వెంటనే అటువంటి పాటలు విని చప్పట్లు చరిచి, గాలిని తాత్కా లికంగా బంధించి చేతులు వదిలేస్తే పెద్ద చప్పుడు అవ్వొచ్చు! ఆ చప్పుడు విని మీరు ఆనందించొచ్చు. ఇదేమీ ఉపయోగం లేదని తెలుసుకోండి. మన పెళ్లయి అప్పుడే అయిదేళ్లయిపోయింది. చప్పట్లు చరిచి చప్పుడు చెయ్యడం కాదు. చడీ చప్పు డూ కాకుండా ఏదైనా ఓ చిన్న వస్తువైనా చేయించడానికి ప్రయత్నించండి!" అని హితో పదేశం చేసింది.

మా అమ్మ ముందు నా గాలి పోయింది. తలదించుకు న్నాను.

ఎవరైనా ఏవైనా వస్తువులు చేయించుకుంటే, అవి తీసుకొచ్చి, వాళ్ల ఆనందం తెలియజరచడానికి, మురిసి పోతూ, మా అమ్మకి చూపించేవారు. అవి చూసి నా భార్య చిన్న బుచ్చుకుంటుందని,

"బాగున్నాయ్" నేనుయిప్పుడు పనిలో వున్నాను! ఆనక తీరిగ్గా మీ యింటి కొచ్చి చూస్తాను!" అని వాళ్లని పంపడానికి ప్రయత్నిస్తూ, పొయిమీద పోపు మాడిపోతోంది! ఆ బూరెల మూకుడు దింపెయ్" అని నాభార్యని వంటింట్లోకి పంపించేసేది.

ఈ రకంగా దిపావళి ముందు, సంక్రాంతి ముందూ చాలా సార్లూ జరిగేది. అతికష్టం మీద మా రెండో అక్క పెళ్లి కూడా చెయ్యగలిగాం. ఈ రకంగా నా జీవన గమనం జరిగేది.

000

ఇంకో నాలుగేళ్లకి రిటైర్ అవుతాననగా మా ఉమ్మడి కుటుంబపు బాధ్యతల నుంచి వైదొలగాను. ఆ బాధ్యతలయితే అయ్యాయ్ గాని నిజాయితీగా పనులు నిర్వర్తించే వారికి ఎప్పుడూ బాధ్య తలు వెంటపడుతూనే వుంటాయ్.



నాకు ఓ కూతురు ఓ కొడుకూ, ఇద్దర్నీ ఇతర వూళ్లల్లో పెట్టి చదువులు చెప్పించాను. ఇద్దరూ ఐ.ఐ.టీ. స్టూడెంట్సే! ఇద్దరూ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. మా వుమ్మడి కుటుంబానికి చెయ్యవలసిన పనులు విస్మరించకుండా చెయ్యడం వలన కాబోలు, భగవంతుడు మా ఇద్దరు పిల్లలకీ అత్యున్నత విద్యను ప్రసాదించాడు.

నేను రిటైర్ అయిపోయాను!

నా కూతురికి మంచి సంబంధం వచ్చింది. పెళ్లికూడా చెప్పుకునే స్థాయిలోనే చేశాను. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో చాలా డబ్బు నా కూతురి పెళ్లికి ఖర్చయిపోయింది. మా అమ్మాయ్ అత్తారింటికి వెళ్లిపోయింది. ఓ రోజు నా భార్య అంది. "కూతురి పెళ్లికి ఒళ్లు తెలియకుండా డబ్బు ఖర్చు పెట్టేశారు. ఓ పక్కన మీ కుటుంబం పడిన ఆర్థిక యిబ్బందులు మరువలేక కొడుకు పెళ్లి కట్నం తీసుకోకుండా చేద్దాం అంటు న్నారు. రేపు మన కొచ్చే కోడలికి బంగారం విషయంలో, హళ్లీకి హళ్లీ సున్నాకి సున్నాయేనా"

ఈ మాటలు విన్న నాకు గుండె ఝల్లుమంది నా భార్యకి బంగారం పెట్టకపోవడం వలన మా కుటుంబం పడిన న్యూనత, నా కోడలి విషయంలో జరగకూడదు. 'భగవంతుడా! చరిత్ర పునరావృతం కాకుండా చెయ్" అని మనస్సులోనే దేవుడికి దండం పెట్టుకున్నాను.

"ఏమిటి అలా స్థాణువులా వుండిపోయారు! బెల్లం కొట్టిన రాయిలా ఏం మాట్లాడరేం!"అంది నా భార్య.

ఈ మధ్య మన పెళ్లిలో నీకు బంగారం పెట్టలేక పోవడం దాని వలన నువు పడిన న్యూనత మేం పడిన మానసిక బాధ విస్మరించాను. సరియైన సమయంలో కోడలికి బంగారపు వస్తు వులు చేయించాలన్న విషయం, నా స్ఫురణకి తెచ్చి, నాకు కర్తవ్య బోధ చేసినందుకు, నీకు చాలా కృతజ్ఞుడ్ని!

భార్యని అందుకే కదండీ, "కరణేషు మంత్రీ!"అన్నారు.

'ఇంతకీ, నన్ను మళ్లీ ఉద్యోగం చేయమంటావా!' 'ఇన్నాళ్లు కష్టపడి మళ్లీ ఉద్యోగలంపటంలో ఏం పడతారు ఎంతో కొంత కట్నం తీసుకుంటే సరిపోతుంది. మీ యింట్లో మీ అక్కయ్యలకి కట్నం యిచ్చారు! మొన్నదాకా మొన్న మన అమ్మాయికి కూడా యిచ్చాం" అంది నాభార్య.

'ఇంతకీ, నన్ను మళ్లీ ఉద్యోగం చేయమంటావా!' 'ఇన్నాళ్లు కష్టపడి మళ్లీ ఉద్యోగలంపటంలో ఏం పడతారు ఎంతో కొంత కట్నం తీసుకుంటే సరిపోతుంది. మీ యింట్లో మీ అక్కయ్యలకి కట్నం యిచ్చారు! మొన్నదాకా మొన్న మన అమ్మాయికి కూడా యిచ్చాం" అంది నాభార్య.

"మేం పడిన కష్టాలు దృష్టిలో వుంచుకునే కదే, యితరుల దగ్గర కట్నం తీసుకుని వాళ్లని కష్టపెట్టడం యిష్టం లేక, మన కొడుక్కి కట్నం తీసుకోకూడదన్న నిర్ణయానికి వచ్చాను, నేను!

'అయితే సరే మీ ఇష్టం! కొంత డబ్బు అవసరమైతే వడ్డీకి తీసుకురండి!

"సరే, కానీలే! ఏం చెయ్యాలో కాలమే నిర్ణయిస్తుంది! ఈ లోపులో మనమెందుకు ఆరాటపడడం!" అన్నాను నేను.

000

కాలక్రమేణా, నా కొడుకు పెళ్లికి సంబంధించిన ఖర్చు విషయంలో నిర్ణయం తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

చదువు అందం గల ఓ మంచి కుటుంబంలోని పిల్లని వధువుగా నిర్ణయించాం. కూతురి పెళ్లి ఘనంగా చేసిన నాకు ఈ కుర్రాడి పెళ్లి విషయంలో లోటు చెయ్యడం యిష్టంలేదు.

అందుకే, ఓ రెండు లక్షల దాకా ఖర్చుపెట్టడానికి నిర్ణయించాను. అవసరమైతే, యీ పెళ్లయి పోయిన తర్వాత మళ్లీ ఉద్యోగంలో ప్రవేశించడానికి కూడా నిర్ణయించుకున్నాను.

చాలా కష్టపడితే వచ్చిన రిటైర్ మెంట్ డబ్బు చాలా మట్టుక్కి హరించుకుపోయింది.

పెళ్లి వైభవంగా జరిగిందని అందరూ మెచ్చుకున్నారు. కోడలికి, ఓ మంచి నెక్లెస్ రెండు జతలు గాజులు ఆమె కోరిక మేరకు చేయించి పెట్టాం!

నా కొడుకుక్కి కొలోకతాలో మంచి ఉద్యోగం వచ్చింది. మధ్య మధ్యలో వచ్చి మమ్మల్ని చూస్తూండేవారు.

ఓ సంక్రాంతికి వచ్చినప్పుడు కోడలికి ఓ పట్టు చీర కొనిచ్చాం. 'ఆ నెక్లస్ గాజులూ వేసుకుంటే చూడాలని వుంది! ఓ సారి కోడల్ని అవి వేసుకోమని నా భార్య చేత చెప్పించాను. మేం కొన్న పట్టుచీర కట్టుకుని మేం చేయించిన బంగారపు వస్తులు ధరించి ధగధగ మెరుస్తున్న మాకోడల్ని చూసి మురిసి పోయాం.

కష్టపడి సర్వీసు చేసి సంపాదించిన డబ్బు చాలా మట్టుకి అయిపోతే అయిపోయింది! మా యింటి గృహలక్ష్మి మెరిసి పోతోందని ఆ రాత్రి నిద్రకుపక్రమించేటప్పుడు నా భార్య నేనూ సంతోషంతో హాయిగా నిద్రపోయాం!

000

మూడేళ్ల తర్వాత, ఓ దీపావళికి నా కొడుకూ కోడలూ వచ్చారు. చాలా రోజులయింది కదానని, యింకో పట్టుచీర కొన్నాం కోడలికి. ఈసారి ఆ నెక్లెస్ గాజులా పెట్టుకోమని నేనే చెపుదామను కుంటూన్న సమయంలో యిదే విషయం నా భార్య ఆమెతో చెపుతోంది! ఈ విషయం చెప్పనవసరం లేదని తెలుసుకున్న నేను, ఆ గది గుమ్మం దగ్గర ఆగిపోయాను.

మాకోడలు చిన్నబుచ్చుకున్న మొహంతో, అత్తయ్యగారూ, మీ అబ్బాయి నా నగలు అమ్మేసి ఓ మోటర్ సైకిల్ కొనుక్కున్నారు ఆఫీస్ టైమ్‌కి వెళ్లలేక ఆయన ఆఫీసర్ చేత నిష్ఠూరపు మాటలు పడవలసివస్తోంది అన్నారు. ఆయన్ని ఈ విషయంలో ఏమన కండి, బాధపడతారు, పాపం! అని చెపుతూన్న మాటలు నా చెవిని పడ్డాయి.

ఆ మాటలు విని కుదేలయి పోయిన నేను ఓ కుర్చీలో కూల పడ్డాను. ఆ గదిలోంచి బయటకి వచ్చిన నా భార్య నా కుర్చీ దగ్గర్లో నేలపై కూర్చుంది.

మన కోడలు నగలు లేక, న్యూనత చెందకూడదని నేను నగల చేయించాను. కష్టపడి చేయించిన నగలు వీడు అమ్మేయ్య డంఏమిటో నా కర్థంకాలేదు. కోడలు నగలు పెట్టుకుని నట్టింట్లో లక్ష్మీదేవిలా మసలుతూంటే, ఇప్పుడు సందర్భం వచ్చిది కనుక చెపుతున్నాను పెళ్లికి ముందొకసారి నాన్న అందరిలా కట్నం తీసుకుంటే నేను ఓ మోటారు సైకిల్ కొనుకునే వాడ్ని నా కోరి తీరకుండా పోయిందని బాధ పడ్డాడు మన అబ్బాయి. అంది నాభార్య వాడికోరికలు నే ననుసరించే పద్ధతుల కంటె గొప్పవా!"

పోన్లెండి! పద హారేళ్లు వచ్చిన కొడుకుని ఓ స్నేహితునిగా చూడాలిట. వాడ్ని ఏమనకండి. లేచి స్నానం చెయ్యండి.

కోడలికి బంగారు నగలుండాలన్న లక్ష్యం నెరవేరలేదు సొమ్ములు కరిగిపోయాయ్! బుర్ర వేడెక్కి పోయింది! ఈ బా భరించలేని నేను చన్నీళ్ల స్నానం చేస్తే, కొంత ఉపశమన కలుగుతుందని బాత్ రూమ్ వైపు నడిచాను. ●